


77/45

# చేనిగట్టున రమణమ్మ

## విశ్వనాథ అరుణాచలం..

కన్నులు పొడుచుకున్నా కనపడని కాళరాత్రి. నిశాకాంత కట్టిన చీకటి చీరలో అక్కడక్కడా తెల్లపువ్వులా అన్నట్టు చుక్కలు మెరుస్తున్నయ్. మిణుగురుపురుగులు యిటుఅటు పచారిస్తున్నయ్. ఆకాశంలో యిపుడే నల్లని మబ్బులు అడుగులు పెడుతున్నయ్. చీకటిపై దండెత్తి ఓడించలేక దిక్కుదిక్కులకు పరుగులెత్తుతున్నయ్ విద్యున్మాలలు. చీకటికి సాయపడదామని మబ్బుల దండు దట్టంగా వస్తూ మెరుపు తీగల్ని అడ్డగిస్తున్నయ్. ప్రకృతి అంతా భయపెడ్డట్టుగా ఉంది. భయంకరమైన అడవి మార్గంలో ఒకామె ఒంటరిగా చంకలో గూడ నొకదానిని పొదివికొని వెళుతున్నది. అడవిలో గీ అనే శబ్దం తప్ప మరేమీ వినబడ్డంలేదు. ఎక్కడో దూరాన అరచే చిరతపులి అరుపులు యింతదూరానికి ప్రాకడం లేదు. కొద్ది నిమిషాల్లోనే మబ్బులు దట్టముగా క్రమ్ముకున్నయ్. వర్షం బాగా కురవ మొదలెట్టింది. ఝుయ్‌ఝుయ్ మని ప్రళయ ఝంఝా ప్రభంజనాలవలె గాలి హోరుగా వీస్తున్నది. దారిప్రక్క చెట్లు తమతమనెలవులుతప్పి పోతాయేమోనని భయపడి గిజగిజలాడుకొంటున్నయ్. ఇటువంటి భీతావహ వాతావరణంలో ఆవిడ నిర్భయంగా యింతరాత్రి వేళ వెళుతున్నది. పైగా తనలో తాను నవ్వుకొంటున్నది. గంటక్రితం ప్రశాంతంగా ఉండిన ప్రకృతికి యింతలోనే యింతగతి పట్టింది. ఇంక కొన్ని గంటల తరువాత మళ్ళీ తన పూర్వశోభ తనంతటతానే పరుగిడి వస్తుంది. సర్వాతీతమైన ప్రకృతికే సుఖదుఃఖములు భరింపవలసి ఉన్నదే—ఇక లోకుల సంగతి చెప్పనక్కర లేదుగదా!

ఆవిడ చిటపట మనే చినుకులకు అడ్డంగా గూడ నెత్తిని పెట్టుకొని వెడుతున్నది. ఇంకా తన పొలం రాలేదు. ఏదో యంత్రం లాగా సాగిపోతున్నది ఆమె నడక. రోజూ రాత్రులలో అడవిలో చిట్టిపొదల సందుల్లో అటూయిటూ నడయాడుతూ కూతలు పెట్టు నక్కలన్నీ భయంకరమైన ఈవేళరాత్రి చప్పుడులేక మాయమై ఎక్కడ దాక్కున్నవో? గాలి తీవ్రతకు వృక్షాల్లో ఉండే ఎండు కొమ్మలు పెళపెళమని విరిగిపోతున్నయ్. రమణమ్మ మాత్రం గుండె రాయిచేసుకుని ముందుపెట్టిన కాలు వెనక్కి తీయకుండా వెళుతున్నది. ఇక కొంతదూరంలోనే ఉంది తన పొలం. తన యింటిల్లిపాదీ దానిపైనే పంచప్రాణాలు పెట్టుకొని జీవికను సాగిస్తున్నారు. ఆ జానెడు నేల లేకుంటే ఈ వేళకు రమణమ్మ కుటుంబం ఎక్కడుండేదో మరి. జీవితగమనంలో నిమ్నోన్నతాల్ని దిగి ఎక్కలేక అలసి సొలసి భర్త కొంప గోడు వదిలిపెట్టి, యింటి వ్యవహారాలు తనకేమీ పట్టనట్లు తప్పుకున్నాడు. ప్రక్కనే ఉన్న ఓ చిన్న పల్లెలో చేరి పొట్ట పోసుకుంటున్నాడు. 'కుటుంబ పోషణ భారాన్ని వహించలేక, యింటి వాళ్ళనందరినీ దిక్కులేనివాళ్ళను చేసి, వారి బ్రతుకులు నడివీధిపాలవుతూవుంటే కూడా యింటి యజమానిగా ఉండి తనకేమీ సంబంధం లేదని తప్పుకొని, మనల్ని నట్టేట్లో త్రోసేశాడే!'

అన్న అక్కసుకొద్దీ రమణమ్మ కుమిలిపోతున్నది. కాని తానుగావెళ్ళి అయన్ను మరీ రమ్మని కోరేందుకు సాహసించలేదు. ఆవిధంగా చేయడం తన ఆత్మగౌరవానికి పెద్ద గొడ్డలిపెట్టుగా కూడ భావించింది ఆవిడ. నాటినుండి దరిద్రదేవత నిలయంగా మారుతున్న కుటుంబభారాన్ని మోసేందుకు తానే పూనుకోవలసి వచ్చింది. బ్రహ్మదేవుడు తననొసట ఆవిధంగా వ్రాసివుంటే దాన్ని తప్పుకునేందుకు తన తరంగాదని ఒక్కొక్కసారి తన్నుతాను ఓదార్చుకొని వచ్చే కష్టాలను ధైర్యంతో ఎదుర్కొనాలని తాను పెళ్ళాడిన రోజుల్లో తనతల్లి ఆప్యాయంగా బోధించిన అనుభవపూర్వకమైన సత్యాన్ని మననం చేసుకుంటూ కాలంగడుపుతున్నది రమణమ్మ. స్వీయ సౌఖ్యంకోరి, యింటిని గుల్లచేసి, తన వారందరు అష్టకష్టాలు పడుతుంటే లెక్క చేసుకోకుండా కర్కోటకుడై పెద్దకొడుకు శీను యిల్లు వదిలి భార్యతో తాను గుమాస్తాగిరి వెలిగించే వూళ్ళో తిష్టవేసి కూచున్నాడు. పైగా వచ్చేపొయ్యేవాళ్ళతో తనతల్లి తనకు చేసిన ఘోర అపరాధాన్ని తానెన్నడూ మరువనని, అందువల్లనే స్వగ్రామం వచ్చేందుకు కూడా తా నిష్టపడ్డంలేదని ఫిర్యాద చేసుకొని తాను అమాయకుడని లోకాన్ని మెప్పించ ప్రయత్నం చేస్తున్నాడు. పెళ్ళికెదిగి, అదృష్టానికి ఎదక్కి కూతురు సుశీల యింటిలో



స్త్రీకి పతియే ప్రత్యక్ష దైవం. పతి దేవునిలో అహంకారం బలిసింది; నిర్లిప్తత పెరిగింది. పెద్దకొడుకు వంశోద్ధారకుడు; కష్టాలు కడతేర్చగలవాడు; కాని స్వార్థమే పెంచుకొన్నాడు. ఆమె జీవితం అంధకారావృతం అయింది. వెలుగు చూపే ఆశాకిరణ ప్రసారం కొరకు నిరీక్షణ మాత్రమే మిగిలింది.



ఉన్నది. ఎదిగిన అమ్మాయికి కాలంలో పెళ్ళి చేయకపోతే సంఘం ఎన్నో విధాలుగా మాటాడుతుంది. చుట్టుప్రక్కల ప్రతిరోజూ బావుల చెంత నీళ్ళు తోడుకునేందుకు గుమికూడే అమ్మలక్కలకు వినోద కార్యక్రమం ఏమిటి? ఊళ్ళో ఎందరు పెళ్ళికాని అమ్మాయి లున్నారు, వారి చరిత్రలు, నడవడికలను గురించి గుసగుసలు, ఉపన్యాసాలు సాగించడం. ఇది ఎక్కడా అలవాటే. రమణమ్మ జీవితం బీదరికానికి పర్యాయపదం. కాబట్టే అమ్మలక్కలు నిర్భయంగా వీరి కుటుంబ విషయాల్ని నడివీధి కెక్కిస్తూంటారు. కలవారిండ్లల్లో ఎన్ని ఛిద్రాలుండినా అవి రంగాని కెక్కేందుకు జంకుతాయి. తావులో వంపు తెలియదుగదా, ఉన్నా!

రాత్రింబవళ్ళు రమణమ్మ ఈ ఒక్క కుమార్తెకు సక్రమంగా సకాలంలో పెళ్ళి చేయలేకపోతున్నానుగదా అని యింతింత అనరాని దిగులుతో కుమిలి కుమిలి శోకానికి

# చేనిగట్టున రమణమ్మ

ప్రతివిధమ్మైన ఆరోగ్యాన్నీ పాడుచేసుంది. చిన్నకొడుకు వేణు చదువుతున్నాడు, ఊరికి నాలుగుమైళ్ళదూరంలో ఉన్న హైస్కూల్లో. నెలలో పదునైదో తారీకు సమీపిస్తూంటే రమణమ్మ గుండె రణభేరి కొట్టుకుంటుంది. ఆరు రూపాయలు కట్టాలి. పోయిన ఏడాది అర్ధజీతం. మళ్ళీ అదేక్లాసులో ఉండటంవల్ల ఆ లాభంకూడా వూడ్చుకుపోయింది. ఎన్ని రోజులని యింట్లో వస్తువుల్ని తాకట్టు పెట్టుతుంది. ఓసారి తాకట్టు పెడితే మరి దాన్ని విడిపించుకునే తాహత్తు లేకపోయె. తాకట్టుకని యిల్లు వదిలి వెళ్ళిన వస్తువులు మళ్ళీ ఆ యింట్లో కనబడ వెప్పటికీ. రోజూ తింటూంటే కొండఅయినా కరిగిపోతుంది గదా. ఓ చిన్న కుటుంబం గతి చెప్పాలా! ఈ ఏడు స్కూలుఫైనలు చదువుతున్నాడు వేణు. వాని స్థితి చూస్తే యీఏడైనా ప్యాసయి తన తల్లి పడే అంతులేని బాధల్ని తీర్చి కుటుంబ దారిద్ర్యాన్ని బాపి కష్టాలనుంచి కడతేరుస్తాడనే ఆశ దగ్గర భవిష్యత్తులో లేదు. అయినా పట్టిన పట్టు వదలకుండా చిన్న కుమారుడి గుణగణాలకు సంతోషిస్తూ వీడు తనను యీ బాధలనుంచి విముక్తి చేస్తాడన్న గంపెడాశతో—ఎన్నికష్టాలు పడినా యీ ఏడేకదా అని వస్తులుండి జీతాలు కడుతున్నది ఆ తల్లి. ఈ ఆశాకిరణలేశమే—అంత అంధకారంలో పడున్న రమణమ్మకు వెలుగు దివ్వెయై తీసుకుపోతున్నది తన పొలం గట్టుకు. ఆమె పొలం గట్టుకు చేరుకునేసరికి వర్షం కొద్దిగా తగ్గుముఖం పట్టినది. గాలిదేవుడు కూడా కొంత శాంతం వహించాడు.

తన చుట్టుపక్కల ఉన్న పొలం రైతులు హాయిగా మంచెలు వేసుకొని యింటినుంచి సేద్యగాళ్ళు అన్నం మోసుకొస్తూంటే సుఖంగా భుజించి పొలం పనుల్ని ఆనందంతో చేస్తున్నారు. వారు స్వంత సేద్యం చేసుకుంటారు. అందువల్ల ఎంతో ధాన్యాన్ని గరిసెలనిండా నింపుకొని కడుపులో చల్ల కదలకుండా కాలం గడుపుతున్నారు. వారి కుమారులు, కుమార్తెలు పట్నాలకెళ్ళి పెద్దచదువులు చదువుతున్నారు. కాని రమణమ్మ సేద్యం ఆడదాని సేద్యం. కూటికుంటే గుడ్డకులేక నానా అవస్థలుపడి సంఘంలో గౌరవ ప్రపత్తుల్ని నిలబెట్టుకొనేందుకు తంటాలు పడుతున్నది.

వాన పూర్తిగా నిలిచిపోయింది రమణమ్మ తన పొలం గట్టుపై కాలు మోపిన తరువాత. రాత్రులలో చేనిగట్టు దగ్గర కావలి లేకుంటే అడవి పందులువచ్చి ధ్వంసంచేసి పంటను మట్టిపాలు చేస్తాయి. కాస్తాకూస్తా కడుపు నిండుతుందని పంచప్రాణాలు పొలంపైనే, పొలంనుండి వచ్చే గింజలపైన పెట్టుకొని ఉన్న రమణమ్మకు తా మపకారం చేస్తున్నామని అడవి పందులకేం తెలుసు. కాబట్టి కోతలుపూర్తయ్యేంతవరకు ప్రతిరాత్రి కావలి కాయవలసిందే. ఒక్కొక్కరోజు తన చేనికి చేరువనే పొలం కొన్న రామయ్య పెద్దమనసు చేసికొని యిరువైపుల చూసుకుంటాడు రమణమ్మ రాని పరిస్థితుల్లో. కాని రోజూ చూసుకోగలడా? రమణమ్మ ఆరోజు పొలంచుట్టూ ఒక్కసారి ప్రదక్షిణంచేసుకొని, పంటకు ఏమీ నష్టం కలగకుండా కాపాడమని భగవంతుని ప్రార్థించుకుంటూ పొలానికి దక్షిణంగా రెండు తాటి పట్టలతో కట్టిన గుడిసె దగ్గరకు వచ్చి కూర్చున్నది.

జీవితంలో ఎక్కడా సంతోషం లేక, దిన గండం నూరేండ్లుగా జరుగుతున్న మానవులకు ఒక్కక్షణమైనా మనసు ప్రశాంతంగా ఉండదు గదా! మళ్ళీ రమణమ్మకు పెద్ద కొడుకు జ్ఞాపకానికొచ్చాడు. వానివల్లనే తన కుటుంబం యీ దయనీయమైన స్థితికి దిగజారి పోయింది. లేకుంటే తమ వ్యాపార మీపాటికి మిన్నందుకొని ఉండేది. ఊరిలో అమ్మలక్కలు రోజూ తమ యింటికి వచ్చి కాలక్షేపం చేసుకొనేవాళ్ళు. ఏ పేరంటానికైనా రమణమ్మదే ప్రథమ తాంబూలపు హక్కుగా ఉండేది. ఇవన్నీ యిపుడు గాలిమేడలు. పిచ్చివాని తలపులు. స్వప్న చిత్రములు. ఇంతకీ కారణం—శీను. ఆ శీనుగాడు యీ కుటుంబపు పాలిటి శనిగాడుగా తయారయ్యాడు....

* * * *

భోగభాగ్యాల్ని, సిరి సంపదల్ని దేవుడు ప్రతి ఒక్కరికి ప్రసాదిస్తాడు. కాని కొందరు వాటిని దుర్వినియోగం చేసుకుంటారు. కొందరు సక్రమమైన పథంలో నడచుకుంటూ వంశానుక్రమంగా కూడా భాగ్యవంతులుగానే బ్రతుకుతారు. కాని రమణమ్మ మొదటి రకం మనుజుల్లో చేరుకుంటుంది. ఈవిడ స్వయంగా దుర్వినియోగం చేయకపోయినా యీవిడ గర్భంలో నుండి ఉద్భవించిన కుమార రత్నము శీను నాశం చేశాడు. మూడేండ్ల క్రితం ఆమె భర్త ఓ చిన్న మందుల కొట్టు పెట్టాడు. పెట్టుబడి తక్కువైనందువల్ల, ధనవంతుడు కావలెనను ఆశ కలగడం వల్ల జాగ్రత్తగా వ్యాపారం చేసుకుంటూ నలుగురిలో మంచి వ్యాపారస్థుడు, నీతి నిజాయితీ కలవాడని పేరుపొందుతూ సంవత్సరంన్నరకల్లా ఓ పెద్ద కొట్టుగా చేసుకొన్నాడు. స్వగ్రామంలో యిద్దరు డాక్టర్లున్నారు. ఆయుర్వేదం చదివి ప్రాక్టీసుచేసే వాళ్ళు ఓ అయిదారు మంది ఉన్నారు. మరి ఆ ప్రాంతంలో 15 మైళ్ళ పరిధిలో మందులంగడి మాటే ఎరుగరు. డాక్టర్లలో పోటీ ఉంటే కూడా రోగులు సీతారామయ్య కొట్టుకు వచ్చి మందులు తీసుకెళ్ళవలసిందే. ఈవిధంగా కాలం కలిసొచ్చి సీతారామయ్య కొలదికాలంలో అయిదు వేల రూపాయల ఆస్తి సంపాదించుకున్నాడు. కొంత స్థిరాస్తిని కొన్నాడు. ఇక క్రొత్తగా డాబా వేయించాలని అనుకొంటున్నాడు. చదువు సరిగ్గా ఒంటబట్టడం లేదని, బడికి ఏదో వారాని కోసారి వెడుతున్నాడని, పాఠాలంటే బొత్తిగా శ్రద్ధ చూపడం లేదని తెలిసికొని సీతారామయ్య శీనుతో "బడికి వెళ్ళడం యిష్టం లేకుంటే మానెయ్. వృధాగా కాలం, డబ్బు రెండూ వ్యయమై పోతాయిగదా! చదువుకోవాలని నీకుంటే ఎంతవరకైనా చదివిస్తా. కాని నీకా యోగం ఎక్కడ ఏడ్చింది— అంతా ఖర్మ—నువ్వేం చేస్తావ్— నేనేం చేయగలను? పోనీ అయ్యిందేమో అయ్యింది. అంగట్లో పద్దులు చూసేందుకు గుమాస్తా ఒకడు అనవసరం. ఎవరో దేనికి? మన వ్యాపారం మనమే స్వయంగా చూసుకుంటే మరీ లాభదాయకం గదా? కాబట్టి యీ బడి మానేసి రేపట్నుంచి అంగడి లెక్కలు చూడవలసి వుంది. వ్యాపారంలో నాకు సాయంగా ఉండి, అదైనా సక్రమంగా నేర్చుకుంటే ఏదో ఒక బ్రతుకు తెరువు చూసుకున్నట్టవుతుంది" అని చెప్పడంతో శీను ఆనందం పట్టలేక తికమకైపోయాడు. బడి విడి బయట పడ్డవాడల్లా చెడిపోతాడని లోకం అనుకుంటుంది. వెళ్ళి ఎందుకూ కొరగాకుండా ఎందరు తిరగడంలేదు? విశ్వకవిగా వెలిగిన, రవీంద్రుడు ఈ నరక కూపమైన పాఠశాలలో ఏం నేర్చుకున్నాడు? ఈ విధమైన భావాలతో శీను బడి వదలినంత మాత్రంలో తానేమీ చెడిపోలేదు, పైగా బడిలో పడవలసిన బాధలకు దూరమయ్యానని తృప్తితో, ఆనందంతో మురిసి పోతున్నాడు. వాని ఆలోచనలకు అంతు చిక్కడం లేదు. ఇకపైన తా నెవ్వరికీ భయపడ నక్కర

ఒకాయనకు చాలా జబ్బు చేసిందని చచ్చి బ్రతికాడని తెలిసి, ఒక బాల్య మిత్రుడు యోగక్షేమాలు తెలియ జేయమని ఉత్తరం వ్రాశాడు. దానికి సమాధానంగా ఆయన వ్రాశాడు—

"నా సంగతి నన్నెందుకు అడుగుతారు? కొన్ని రోజులైనాక పక్కింటి వాళ్లకు వ్రాసి కనుక్కోండి" అని.

లేదు. దగ్గితే, తుమ్మితే పైనుబని బాధించే హెడ్‌మాస్టరును గడ్డిపోచతోసమానంగా చూచినా అడిగేవాళ్లు లేరు. కనపడినప్పుడల్లా ఏడ్చినట్టు 'గుడ్ మార్నింగ్' వాని మొహాన కొట్టకుంటే మరునటి రోజు క్లాసులో లేపి నిలబెట్టి ఆడి పోసుకునే రంగనాధరావును ఈసారి కలుసు కుంటే, కసితీరా "ఏమయ్యా! రంగనాధం! బాగు న్నావా?" అనవచ్చు. అంతేగాదు. పరీక్షల పెను భూతాన్ని ఎగతన్ని కాలుపైన కాలువేసుకొని హాయిగా కూర్చోవచ్చు. తోడి బాలురంతా సంతోషంలేక సతమత మవుతుంటే తాను రొమ్ముపైన చెయ్యి వేసుకొని నిశ్చింతగా నిద్ర పోవచ్చును అని ఆలోచనా సముద్రంలో మునిగి ఒక గంతు వేసి వీధిలోపడి కంటికి కనబడకుండా ఎక్కడికో వెళ్లాడు.

ఇపుడు వ్యాపారం బాగోగులు తండ్రి కొడుకు లిద్దరూ చూచుకొంటున్నారు. శీను నిర్లక్ష్య ప్రవర్తనను చూస్తున్నప్పుడల్లా రమణమ్మకు ఏదో దిగులు వేస్తూంది. ఏదో సాకుతో ఎన్నో సార్లు నయంగా బుజ్జగించుతూ—"భవిష్యత్తు సుఖప్రదం కావాలంటే చిన్నప్పటినుంచీ పొదు పుగా బ్రతకాలిరా శీనూ!" అంటూ నూరి పోస్తుంది. భోంచేసేటప్పుడల్లా సందర్భంగా నైనా, అసందర్భంగానైనా వాడికి కొన్ని ఉపదేశ వచనాలు వల్లించకుంటే ఆ రోజు భుజించిన ట్టుండదు రమణమ్మకు. అయినప్పటికీ శీను సహజ గుణాలపై ఈ ఉపదేశాల ప్రభావం నసేమిరా ప్రసరించడం లేదు. అతడు యింటి విషయమై యిక్కడున్న పుల్ల అక్కడవేయడం లేదు. ఏదో రోజుకు నాలుగు గంటల సేపు అంగడిలో ఉండటం, రెండు డబ్బులు జేబులో వేసుకొని మంచి మల్లెపూవుల్లాంటి దుస్తులు ధరించి, అది పట్టణం కానప్పటికీ పట్నం లాగా భావిస్తూ వీధుల వెంట పచార్లు చేయుటం బాగా నేర్చుకున్నాడు.

*    *    *    *

శీను బడి మానిన సంవత్సరం తరువాతకే సీతారామయ్య వ్యాపారంలో స్తబ్దత గోచరిం చింది. శీను ప్రతిరోజు అమ్మినా అమ్మకపోయినా తన ఖర్చుకు మాత్రం లోటు రానియ్యకుండా డబ్బు తీసేసుకుంటున్నాడు. ఇంత పెద్దవానికి ఎంత చెప్పినా వంటబడ్డంలేదు గదా అని సీతా రామయ్య చాలా నిరాశచెంది శీనును ఏవగించు కొంటూ జీవితంపైనే ఒక చేదు దృక్పథాన్ని పెంపొందింప చేసుకుంటున్నాడు. ఈ మధ్యనే శీనుకు ఒక క్రిస్టియన్ అమ్మాయితో సహవాసం కూడా ఏర్పడిపోయింది. ఈ విషయం తెలియడం తోనే రమణమ్మకు గుండె ఆగిపోయినంత ప్రమాద మొచ్చింది. ఆ క్రిస్టియన్ బాలిక తల్లి కాలాం తకురాలు. కుమార్తెను శీనుకిచ్చి ఎలాగయినా పెళ్లి చేసేస్తే తండ్రిలేనిబిడ్డ సుఖపడిపోతుందని,



# శ్రీ కాశీ విశ్వనాథస్వామి దేవాలయము

ఫోటో—ఎన్. రామకృష్ణ (మాయురమ్)

అందులో కులం, కలిమి కల వాళ్లయింటిఅబ్బాయి శీను—అతనివల్ల తనూ తన జీవితాన్ని నిశ్చింతగా సాగించవచ్చుననుకుంది. వలపుచూపులు ప్రారంభ మైన రోజునుంచి విమల తల్లి శీను వద్ద ఎన్ని విధాల డబ్బు రాబట్టాలో అన్ని విధాల గుంజు కుంటున్నది. విమలేమో మంచిదైనట్టే కనబడు తున్నది శీను కంటికి. కానీ విమల తల్లి చేష్టలు మాత్రం కొరుకుపడడం లేదు. అయితే విమల తల్లిని వీడిరాదు విమల తల్లిపైన చూపే అనురాగం ఆదర్శప్రాయమైనది. ఆ తల్లికి విమలే పంచప్రాణాలు. విమలపైనే ఆధారపడి తన శేషజీవితం గడపాలని అర్రులు జాచివున్న తల్లివల్ల—శీను తనవారి సౌఖ్యంగూడ అగ్గిపాలు చేయవలసిన వాతావరణం సృష్టింప బడుతున్నది. శీనుకు సొంత యింట్లో ఒక్క క్షణం వుండటం అంటే ముళ్లపైన నడిచి నంత బాధేస్తుంది. విమల ముఖం చూడకుంటే ఏమీ తోచ దతనికి. . .

ఒక్క సంవత్సరంగా ఇంట్లోవున్న సర్వస్వాన్నీ విమల యింటికి కొద్ది కొద్దిగా చేరుస్తున్నాడు. ఈ విషయమై రమణమ్మకు శీనుకు తీవ్ర మైన ఘర్షణలు ఎన్నోసార్లు సాగినయ్. "మన కుటుంబ గౌరవం మంటపాలు చేస్తున్నావురా! నా మాట వినరా, నీకు యీడయిన అమ్మాయిలు ఎంతమంది చిలకల్లాగా మన బంధువుల్లో లేరు —ఎక్కణ్ణుంచి వచ్చిందిరా నీకు యీ పోగాలపు బుద్ధి" అని రమణమ్మ నెత్తి మొత్తుకొని అర చినా శీను హృదయం మారలేదు. పైగా తల్లి ఓరోజు యీ ధోరణిలో మాట్లాడుతుంటే చేతికందిన కర్రతో తలపైన బాదేశాడు. నెత్తురు బొటబొటమని కారడంతో సుశీల అన్నను అసహ్యించుకొని—చీవాట్లు పెట్టే ధైర్యం లేక— వాని దుర్మార్గ ప్రవర్తనకు మనసులో తిట్టుకొని తల్లికి తడిగుడ్డతో కట్టుకట్టింది. నాటినుంచి తల్లీ కొడుకుల మధ్య సంభాషణలు లేవు. మరొక రోజు వేణు ఎందుకో మొండి

ధైర్యంచేసి—"అన్నాయ్ యింట్లో ఉన్నదల్లా— అక్రిస్టియన్‌పిల్లకొంపలోతగలేస్తుంటే మేమేమంతా ఏమవ్వాలనుకున్నావ్" అనేసరికి వానిపై విరుచుకుపడి వీపుపై తన్నాడు. వాడు రోదించుకొంటూ సీతారామయ్య దగ్గరకు వెళ్లితే ఆయన—"మన కుటుంబం కూలిపోయే కాలం వచ్చిందిరా! నన్నేం చెయ్యమంటా"వని ఎవరో మూడవ మనిషి ఓదార్చినట్లు చిన్న కుమారుణ్ణి ఓదార్చాడు. ఎప్పుడైతే పెద్దవాడు తన మాట వినక తన ప్రతిష్ఠ నడివీధిపాలు చేశాడో అప్పుడే సీతారామయ్య మనసు నిరాశతో నిండిపోయింది. జీవితం పైన ఒక ప్రగాఢమైన నిస్పృహ కూడా పెరగ జొచ్చింది. మధ్య మధ్య దిగజారిపోతున్న సంసార విషయాల్లో తనకు తన భార్యకు మధ్య మనస్తాపములు, కుమార్తెకు ఎందుకు పెళ్లి చేయలేదని వూళ్లో చాలామంది తన్ను నలుగురిలో నిలబెట్టి అడగడం, ఇవన్నీ కలిసి సీతారామయ్యను సంసారానికి దూరం చేసేందుకు సర్వప్రయత్నాలు చేస్తున్నయ్. ఒక విచిత్ర భావానికి ఆయన హృదయంలో స్థాన మేర్పడుతున్నది. ఇప్పుడతడు ఇంటిలో చాలసేపు ఉండటం లేదు. ఎవరితోనూ మాట్లాడడు. భార్యను చీదరించుకుంటాడు. ఏదైనా మాట్లాడవలసివస్తే సుశీలతో పలుకుతాడు.

పూర్తిగా మందులంగడి దివాలా తీసే పరిస్థితికి వచ్చేసింది. మదరాసునుండి, బెంగుళూరు నుండి మందు లప్పు లిస్తున్న వాళ్లకు డబ్బులు సక్రమంగా రావడం లేదు. ఏజన్సీలన్నీ తీసివేయడమే కాక బాకీలు మూడు నెలల పరిమితిలో తీర్చని పక్షంలో దావా చేస్తామని రిజిస్టర్ నోటీసు యిచ్చారు. నోటీసు చేతికందటంతో సీతారామయ్య ప్రాణాలు పైకెగసిపోయినయ్. రమణమ్మ నిలువున కూలిపోయింది. కుమార్తె సుశీల ఏడుస్తూ చీర చెరగుతో కన్నీరు తుడుచుకుంటూ తల్లిదండ్రుల్ని ఓదారుస్తున్నది. ఇదే సమయమని రెండు వెండి తట్టలుంటే వాటిని తీసుకొని కర్కోటకుడైన శీను "నాశనమైపోండి" అని తృప్తిగా కని పెంచిన వార్ని ఆశీర్వదిస్తూ యిల్లు వదిలి విమల యింటికి వెళ్లాడు.

నోటీసు వచ్చిన మరురోజు ఏలాగైనా డబ్బులు సేకరించి అప్పులవాళ్లకు యివ్వాలి కదా అని దీర్ఘంగా ఆలోచన చేస్తున్నాడు సీతారామయ్య. రమణమ్మ తాను ఏ నేరమూ చేయనప్పటికీ ఆయన తనతో సరిగ్గా మాట్లాడడం లేదుగదా అని చాలా బాధపడుతూ ప్రక్కగా వచ్చి మెల్లగా కాఫీ వేడినీళ్లందించింది. రాత్రల్లా జ్వరంకాసింది సీతారామయ్యకు. చన్నీళ్లు తీసుకుంటే మరీ విజృంభిస్తుందని ఆయన అడగనప్పటికీ వినయంగా వేన్నీళ్లు అటుంచి వెడుతున్నది. అప్పుడు భార్యతో రిజిస్టర్ నోటీసు విషయమై ప్రస్తావిస్తూ—"ఇదిగో—చూడు— ఆ నీ నగలు, భూములు అమ్మి అప్పులు తీర్చి మిగిలిన పైకంతో ఏదో చిన్న వ్యాపారం చేద్దాం. శీను గాడివల్ల కొంప కూలి నడివీధిపాలయింది. ఏమంటా"వని రమణమ్మ కేసి చూడకుండానే పలికాడు. కాని రమణమ్మకు నిన్ననే ఓ జ్యోతిష్కుడు పేరుమోసిన వాడు—యిక వ్యాపారంచేస్తే చేతిలో దమ్మిడీ నిలవదని చెప్పడంతో, సీతారామయ్య ప్రశ్నకు వ్యతిరేకమైన సమాధానం తడుముకోకుండా చెప్పేసింది రమణమ్మ. "వీలు కాదండి" అని ఖచ్చితంగా ఒక్క క్షణమైనా ఆలోచించకుండా అనేసింది. అనిన తరువాత చాలా బాధపడ్డది. కాని జ్యోతిష్కుని ప్రభావం రమణమ్మను పూర్తిగా వ్యాపారానికి విముఖురాల్ని చేసింది. సీతారామయ్య చాలా మండి పడ్డాడు. అయినప్పటికీ రమణమ్మ మనస్సును మార్చుకోలేదు—కొద్ది భూమి తనపేరనే వున్నది. కొన్ని నగ లున్నవి. వీటిని గూడా తగలేసుకుంటే యిక బ్రతకడం కల్ల అని ఆమె పూర్తిగా నమ్మిన దాని వల్ల భర్త ఎంత వాదించినా ఒప్పుకోలేదావిడ. ఇక వాదించి లాభంలేదని సీతారామయ్య బయట అరుగుపైన పైగుడ్డ దులిపి కూర్చున్నాడు. ఆ యింట్లో ఒక గంటసేపు ఒకరు మరొకరితో నోరు పెగల్చలేదు. ఇంటినిండా నిశ్శబ్దం తాండవమాడుతున్నది. సీతారామయ్య హృదయంలో పెను తుఫాను చెలరేగింది. రమణమ్మ నేలపై పడుకొని దొర్లుతోంది—గుండె రణభేరి కొడుతోంది. వేణు ఓ మూల కూచొని మోకాటిపై తలవాల్చుకొని "భగవంతుడా! మా తలిదండ్రుల కష్టము లేనాటికి కడతేరునో?" అని ప్రార్థించుకుంటున్నాడు.

# చేనిగట్టున రమణమ్మ

రాత్రి పొద్దుపోయిందాకా ఒక అపరిచితుడొచ్చి కబుర్లు చెబుతూనే వున్నాడు. అర్ధరాత్రివేళ "ఇక వెళ్ళొస్తా"నని బయల్దేరాడు. పాపం ఇంటాయన లాంతరు పట్టుకొని గుమ్మందాకా వచ్చాడు మర్యాదగా!

"దీపం ఎందుకండీ.....మీకు శ్రమ. నా చెప్పులు కనబడవా, తొడుక్కోలేవా, ఏమిటి?"

"మీ చెప్పులు కనపడవని తొడుక్కోలేరని కాదు. నావి కొత్త చెప్పులు కదా అని దీపం తెచ్చాను."

వాని అమాయక స్థితిని, అటువీధిలో సర్వసంగ పరిత్యాగమొనర్చుటకు సంసిద్ధుడై కూర్చుని ఉన్న తండ్రిని, నిస్సహాయురాలై పడిపోయి ఉన్న తల్లిని చూచి సుశీల ఏమి చేయుటకు తోచక పెరటిలోకెళ్లి కొట్టంలో కూర్చుని వెక్కివెక్కి ఏడుస్తున్నది అరచేతిలో మొహం దాచుకొని.

సీతారామయ్య పరిస్థితి సుడిగాలిలోని పడవలాగున్నది. అప్పులవాళ్లు గొంతుపైన కూర్చున్నారు. ఇంటిలో నగలు వగైరాలు అమ్మినా అప్పులు తీరవు. ఇక తానేమి అప్పులుతీర్చి పైగా వ్యాపారం తగలెట్టేది. భార్య నాటిని ఇవ్వనని ఖచ్చితంగా చెప్పిందేమంచిదని, తాను సుఖపడక పోయినా బిడ్డలైనా బాగుపడతారని ఒక వైపు సంతృప్తి. వెంటనే తన మాట వినక తన్నెదురాడి ఏనాడూ పలకని భార్య తన్ను ఈ రోజు ఎందుకు కొరగానివాణ్ణిచేసి ఎదురాడింది; ఇక ఆవిడ ముఖం చూడకూడదని ఆగ్రహపడుతున్నాడు మరుక్షణమే. "ఇక సంసారసాగరమీదేందుకు నేను బలహీనుణ్ణి. నా విలువలు నాశనమయినయ్. కానికి కొరగానివాణ్ణయ్యాను గదా. ఇక నేను కుమార్తెకు ఏలా పెళ్లి చేస్తాను. ఇక రెండు మూడు రోజుల్లో అప్పులవాళ్లు వచ్చి గొంతుపైన కూర్చుంటారు. ఇంటిలో మనసుకు శాంతి లేదు. భార్య ముందెప్పుడూ నన్నెదిరించి మాటాడేది కాదు. ఈ మధ్య ప్రతి విషయంలో మన స్పర్థలు. పెద్దవాణ్ణి బడి నిలిపినప్పటినుంచి ప్రారంభమయింది ఈ ఎదిరించుకునే బుద్ధి. సుశీల వివాహ విషయమై నేను తెచ్చే సంబంధాలకంతా ఏదో ఒక వంక చెప్పి త్రోసేస్తున్నది. ఇక దాని పెళ్లి ఏలా చేసుకుంటుందో చేసుకోనీ !—వేణును చదివించడం వృథా. వాడు ఏ క్లాసులోనైనా ఒక సంవత్సరంలో ప్యాసయింది లేదు అనంటే తుఫానులా విరుచుకుపడుతుంది. తానే కుటుంబభారమంతా నిర్వహించే బాధ్యత గలిగిన వ్యక్తిలా ప్రవర్తిస్తుంటే ఇక మధ్య నేనెందుకు అష్టదరిద్రుణ్ణి" అని దీర్ఘాలోచనలో మునిగిన సీతారామయ్యకు సూర్యుడస్తమిస్తున్నది కూడా తోచడంలేదు. సీతారామయ్య భావవీణకు శ్రుతులందిస్తున్నదా అన్నట్టు ప్రకృతిని చీకటి బాహుబంధములకు తీసుకొంటున్నది. ఉన్నట్లుండి సీతారామయ్య ఇంటిలోపలికి వెళ్లి అప్పుడే పొయ్యి రాజేస్తున్న సుశీలను పిలిచి, "అమ్మాయీ— నేను వెడుతున్నా. ఇక ఈ ఇంట్లో నేను ఒక క్షణంకూడా వుండలేను. మీ గొడవల్నీ ఇక నా చెవికెక్కవు. మీరు మీ తల్లి కలిసి

(తరువాయి 49 వ పేజీలో)

చల్లగా కాపురం చేసుకోండి. మధ్య నేనెందుకు దరిద్రపుపీనుగను. ఇదిగో వెళుతున్నాను. మళ్లీ ఎప్పుడైనా మంచిరోజులు వచ్చి మనస్తత్వాలు మారితే కలుసుకుంటాములే తల్లీ !" అని డగ్గుత్తికతో చెప్పి భార్యపైన కోపం కొండంతగా పెరుగుతున్న హృదయంతో పైపంచ భుజానవేసుకొని వెళ్లిపోతున్నాడు. ఈ సంభాషణంతా లోపలినుంచి వింటూండిన రమణమ్మ తటాలున వచ్చి సీతారామయ్య కాళ్లపైబడి—"మీరు వెళుతూంటే మా గతేంకాను. మమ్మల్ని చంపి మరీ వెళ్లండి వెళ్లేట్టయితే" అని జల జల ముత్యాల సరాలవలె కన్నీరు కారుస్తూ సీతారామయ్య కాళ్లను గట్టిగా పట్టుకున్నది. కాని దృఢ మనస్కుడైన సీతారామయ్య రమణమ్మను కాలితోనెట్టి చక్కా వెళ్లాడు. ఈ త్రోపుకు రమణమ్మ గడపదగ్గర విరుచుకుపడ్డంతో మోచేతికి బిరుసైన దెబ్బకూడా తగిలింది. రమణమ్మ ఆత్మాభిమానం వెయ్యి పడగలతో పైకి లేచింది. తానేమీ తప్పు చెయ్యలేదు. తన సర్వస్వం సీతారామయ్య కర్పించి భయ భక్తులతో ఇరవైరెండేళ్లుగా కాపురం చేస్తున్నది ఆ వూళ్లోనే. ఏ రోజైనా అతని అంగీకారం లేనిదే స్వతంత్రించి ఏపనైనా చేసిందా ? లేదు. ఈ మధ్య కొన్ని సందర్భాల్లో సీతారామయ్యకు బుద్ధి కొంచెం స్థిమితంలేకపోవడంబట్టి ఏదో దురాలోచన గలిగి నిర్ణయించవలసివచ్చిన విషయాల్లో ఆయన అభిప్రాయాలతో తాను ఏకీభవించకపోయింది. ఇంతకే తాను ఇల్లు వదిలి కుటుంబాన్ని వడివీధిపాలుజేసి వెళ్లాడు. వెళ్లనీ ! ఎప్పటికైనా ఆయనే తిరిగి రావాలి, చూద్దాం అని గుండె రాయి చేసుకొని ఉలికి ఉలికి పైకిలేస్తున్న దుఃఖతరంగాల్ని అణుచుకొని వంటగదిలోకి వెళ్లింది. అక్కడ ఒక మూలగా వెక్కి వెక్కి ఏడుస్తూ సుశీల కందిపోయిన ముఖాన్ని పైటచెరగులో దాచుకొని కూర్చున్నది. రమణమ్మ దగ్గరకు వెళ్లి "అమ్మాయ్ సుశీ—ఏడ్చి లాభంలేదు. జరుగనున్నది జరక్క తీరదు. కానీ, ఎన్ని రోజులు ఆయన ఈవిధంగా మనల్ని దిక్కులేని వాళ్లనుచేసి చూస్తుంటాడో చూద్దాం. భగవంతుడైనా మనపైన జాలిగలిగి కాపాడుతాడు. లేవే—వారు పోసినవాడు నీరు పోయడా ?" అని లాలించేసరికి సుశీలకు దుఃఖం మరీ ఎక్కువైపోగా అలాగే ఆకుకూర కాడలాగా తల్లిఒడిలోకి వాలిపోయింది. కొద్దిసేపటికి దుఃఖోపశమనమైన తరువాత మామూలుగా కార్యకలాపాలు సాగిపోతున్నయ్ ఇంట్లో. వేణు వచ్చి తండ్రి ఇల్లు వదిలిపోయిన విషయం విని తల్లిపైన గంత అభిమానంకొద్ది

# చేనిగట్టున రమణమ్మ

(16 వ పేజీ తరువాయి)

"తల తిరిగి కబళం నోటిదగ్గరకు రావలసిందే" అని బిగ్గరగా చెప్పి అక్కతో కలిసి భుజించాడు. రమణమ్మ భుజించనంటే పిల్లలు మారాముచేసి నాలుగు మెతుకులు చేతిలో కలిపిపెట్టి తినిపించారు. అందరూ పక్కవేసుకుని పడుకున్నారు. కొద్దిసేపట్లోనే పిల్లలిద్దరూ నిదురపోయారు. రమణమ్మకు ఎంత ప్రయత్నించినా నిదుర రావడంలేదు. మళ్లీ భర్త తిరిగి రాత్రికే వస్తాడేమోనన్న ఆశకొద్దీ ఎంతోసేపు తలుపునకు గొళ్లెం వేయకనే ఆలోచనల్లో మునిగి పడుకొని వున్నది. ఎంతసేపటికైనా భర్త వచ్చు జాడ లేవీ కనబడ్డంలేదు. అర్ధరాత్రయ్యేటప్పటికి తనకు కొద్దిగా నిద్రపడుతుండటంచేత—రమణమ్మ సీతారామయ్య పడకను వీధి అరుగుపై పరిచి గొళ్లెం వేసుకుని నిదుర పోయింది. కానీ ఆ రాత్రి సీతారామయ్య రాలేదు.

సీతారామయ్య పట్టెవర్ధనం మనిషి. ఒక విషయం నిర్ణయించుకున్నాడంటే అది అలా జరిగే తీరాలి. మధ్య మధ్య మార్పులకు సహించే ఘటం కాదు సీతారామయ్య. ఇక కనీసం రెండుమూడేండ్లయినా తాను ఏకాంత జీవితం గడపాలని నిశ్చయం చేసుకున్నాడు. ఆ రాత్రే ఆ గ్రామం వదిలి ప్రక్క గ్రామానికి వెళ్లి తన బ్రతుకు తెరువు వెదుక్కుంటూ ఆలోచిస్తూ ఒక స్నేహితుని ఇంటల్లో ఎడుకున్నాడు.

మొదటి కోడికూత వినబడ్డ తరువాత లేచి గృహకృత్యాల్ని నెరవేర్చుకొనే రమణమ్మ కోడికూతకంటే ముందుగా లేచి తలుపుతీసి భర్త వున్నారేమోనని చూసింది. వేసిన పడక వేసినట్టుగానే వుంది. సరి, భర్త ఇప్పుడిప్పుడే రాడని—ఇష్టమైనప్పుడు ఆయనే వస్తాడు లెమ్మని నిశ్చయించుకొని పరుపు చుట్టి లోపలికి తీసుకువెళ్లి తన గృహకృత్యాల్లో లీనమైపోయింది రమణమ్మ.

ఆనాటినుంచి ఒక పెద్ద భారం తనపై ఉన్నట్టు భావిస్తున్నది రమణమ్మ. అయినప్పటికీ ధైర్యంగా వచ్చిన కష్టాల్ని ఎదుర్కొనేందుకు కూడ సిద్ధమైంది. కొడుకులు వృద్ధాప్యంలో కాపాడతారనుకుంటే పెద్ద కొడుకు తాను కాపాడడం లేదు సరిగదా—కొంపను గుల్లచేసి మరీ వెళ్లాడు ప్రేయసితో కులికేందుకు. "మమ్మల్ని ఇన్ని అష్టకష్టాలపాలుచేసి వాడేమి సుఖపడతాడో చూస్తాను" అని రమణమ్మ వాడికి ఉత్తరాలు రాయడంలేదు. కనీసం వాడు తన కుటుంబంలో ఒక మనిషి అన్న విషయం కూడా మరిచిపోయింది. ఇంటికి రావడంలేదు. ఇంట్లో ఉన్నవి కొన్ని నగలు మాత్రం ఆస్తిగా చెప్పవచ్చును. వాటిని ఆమె సుశీలకు ఇవ్వదలచింది. కాబట్టి అమ్మేందుకు నిరాకరిస్తుంది. ఇక మిగిలిన బీరువాలు, వెండిపాత్రలు—ఒక్కొక్కటే అమ్ముతూ కాలం గడుపుకొస్తున్నది. ఈ మధ్య కౌలుకిచ్చివుండిన మూడు ఎకరాల భూమిని తానే స్వయంగా వ్యవసాయం సాగించేందుకు తీసుకొన్నది. భర్త వెళ్లి ఆరుమాసాలయింది. ఈ ఆరు మాసాలు సంసారాన్ని నెట్టేట్లో పడనీయక ఏదో ఒకవిధంగా లాక్కొస్తున్నది. వేణు సుగుణాలు, సుశీల మంచి ప్రవర్తన—ఇవన్నీ ఆమెలో ఎంత దుఃఖంలోవున్నా ఒక ఆశా కిరణాన్ని ఇవ్వడంతో కొంత ఆత్మబలాన్ని సంపాదించుకొని అన్ని కష్టాలూ ధైర్యంగా ఎదుర్కొంటున్నది.

ఈమధ్యనే తాను స్వంతంగా మొదలు పెట్టిన సేద్యం చక్కగా సాగుతుండటంవల్ల ఆమెలో కొంత ఉత్సాహం రేకెత్తింది. పైరు ఏపుగా పెరిగివుండటంవల్ల రాత్రిళ్లు కావలి కాయాలి. అందుకని ఆ రోజు రాత్రి ఎంత భయంకరంగావున్నా తన చేనిగట్టుకు వచ్చి కూర్చొని కావలికాస్తూ ఏదో ఆలోచనా సముద్రంలో లీనమైపోయింది. ఆరు జాముల రాత్రయింతరువాత ప్రక్క పొలం రామయ్య రమణమ్మ దగ్గరకు వచ్చి "ఇక నువ్వు వెళ్లమ్మా—ఇంటిపనులు చూసుకో—ఇంక నేను చూసుకుంటాములే" అనేసరికి రమణమ్మ "అన్నా నేనెప్పటికీ మీ సాయం మరువలేను—ఈ ఋణం ఏనాటికి తీర్చుకుంటానో—మంచిరోజులు మళ్లీ ఎప్పుడు వస్తాయో" అని చెప్పి చేనిగట్టు వదిలి ఇంటికి వస్తున్నది. ఇంటిలో బిడ్డలిద్దరే వుంటున్నారు. ఎదురింటి ముసలావిడను తోడుగా పడుకొమ్మని చెప్పివచ్చింది. తొందరగా వెళ్తితే మంచిదని చకచక నడుస్తున్నది. కాకులు కలకలారావాలు చేస్తున్నయ్. తూరుపు దిక్కులో సూర్యోదయాన్ని సూచించేందుకు ఉషఃకాంత అరుణారుణ హస్తాల్తో వెలుగు పతాకాన్ని ఎగరేస్తున్నది. చల్లని పిల్లవాయువులు వీస్తుంటంచేత చిరుచలి తోస్తున్నది. రమణమ్మ "నా కుమారుడు వేణు ఈపేడు ప్యాసయితే నేను సుఖపడతాను. భగవంతుడా, వానికి వాని చదువు విషయాల్లో సహాయ పడరా బాబూ !" అని తూరుపుదిక్కునా తిరిగి నమస్కరించి తొందరగా నడిచి ఇల్లు చేరుకుంటున్నది. ★